# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 229 పేజీలు - 6 గురువారం 11 జూలై 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

- రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి
- ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్
- ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం
- ఎన్ హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:** జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వేరుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్)

వివరాలు 2లో





## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ..

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:** తెలంగాణలో మరోసారి భారీగా ఐపీఎస్‌ల బదిలీ అయ్యారు. కొత్త డీజీపీగా జితేందర్ బాధ్యతలు చేపట్టిన కాసేపటికే 15 మంది ఐపీఎస్‌లు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. హైదరాబాద్ జోన్ ఐజీగా సత్యనారాయణ, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి తదితరులు వివిధ శాఖలకు బదిలీ అయ్యారు.**బదిలీ అయిన ఐపీఎస్‌లు వీళ్లే...** రాచకొండ సీపీగా - సుధీర్ బాబు, గ్రేహౌండ్స్ ఏడీజీగా - స్టీఫెన్ రవీంద్ర, మెదక్ ఎస్పీగా - ఉదయ్ కుమార్ రెడ్డి, ఈస్ట్ జోన్ డీసీపీగా - బాలస్వామి, సౌత్, వెస్ట్ జోన్ డీసీపీగా - చంద్రమోహన్, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషీ, వరంగల్ ఐజీగా చంద్రశేఖర్, ఎల్అండ్ఓ ఏడీజీగా మహేశ్ భగవత్, ఆర్గనైజేషన్ ఏడీజీగా స్వాతిలక్రా, టీఎస్పీ బెటాలియన్ ఏడీజీగా సంజయ్ కుమార్, రైల్వే ఐజీగా రమేష్ నాయుడు, మల్టీ జోన్ -2 ఐజీగా సత్యనారాయణ, వనపర్తి ఎస్పీగా - గిరిధర్, పీఅండ్ఎల్ ఏడీజీగా విజయ్ కుమార్, కార్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీగా రక్షిత మూర్తి నియామకం.

## ఢిల్లీలో బోనాల వేడుకలు..

- బంగారు బోనం సమర్పించిన గవర్నర్ రాధాకృష్ణన్



**తొలి అక్షరం/ఢిల్లీ,జూలై10:** దేవుడిని భిన్న రూపాల్లో మొక్కడం సెక్యులరిజానికి నిదర్శనం అని, ఈ సంస్కృతి బోనాల ఉత్సవాల్లో కనిపిస్తుందని గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. ఇవాళ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో లాల్‌దర్వాజ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన గవర్నర్ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గోల్కొండ కోటలో అన్ని మతాలవారు అమ్మవారికి మొక్కులు సమర్పిస్తారని.. ఇది నిజమైన సెక్యులరిజానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## జర్నలిస్టులపై జబర్దస్తీ చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం..?

- కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సీరియస్


**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:** ఉస్మానియా యూనివర్శిటీలో జర్నలిస్టులపై పోలీసుల వైఖరిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఖండించారు. పరీక్షలు వాయిదా వేయడంతో పాటు పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ అభ్యర్థులు చేస్తోన్న ఆందోళనను చిత్రీకరించేందుకు వెళ్లిన మీడియాపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓయూలో ఎందుకు ఇంత నిర్బంధమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించమని

వివరాలు 2లో




## ఏడు నెలల్లోనే కాంగ్రెస్ నిజస్వరూపం తేటతెల్లం: ఎంపీ ఈటల ఫైర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:** ఉద్యోగాల భర్తీ విధానంలో బీఆర్ఎస్ తప్పుడు విధానాల వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, కాంగ్రెస్ వస్తే బ్రతుకులు మారుతాయని భావించారని, కానీ ఏడు నెలల్లోనే ఆ పార్టీ నిజస్వరూపం తేటతెల్లమైందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో ఘాటుగా స్పందించారు.తెలంగాణలో నిరుద్యోగులు పదేళ్లుగా కళ్లలో వత్తులు వేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఏం చెప్పింది..? ఇప్పుడు ఏం చెబుతోందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులపై పాశవిక దాడి కాంగ్రెస్ నైజానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగులు ఏమైనా దొంగలా..? సంఘవిద్రోహశక్తులా..? మాదకద్రవ్యాలు అమ్మేవారా..? అని విరుచుకుపడ్డారు. వారిని విచక్షణ రహితంగా కొడుతున్నారని ఈటల ధ్వజమెత్తారు. ఇందుకేనా కాంగ్రెస్‌ను ఎన్నుకుందని మండిపడ్డారు. నిరుద్యోగులు, జర్నలిస్టులపై దాడిని ఈటల తీవ్రంగా ఖండించారు. నిరంకుశ విధానాలను పక్కనపెట్టి నిరుద్యోగుల డిమాండ్స్ పరిష్కరించాలని ఈటల డిమాండ్ చేశారు.



## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు మరో బిగ్ షాక్



**తొలి అక్షరం/ఢిల్లీ,జూలై10:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ పాలసీలో సీఎం కేజ్రీవాల్ పాత్రపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను సీబీఐ స్పెషల్ కోర్టు పరిగణలోకి తీసుకుంది.ఈ మేరకు ఈ నెల 12వ తేదీన కేజ్రీవాల్‌ను న్యాయస్థానంలో హాజరు పర్చాలని సీబీఐ స్పెషల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఈ సప్లిమెంటరీ ఛార్జ్ షీట్‌లో ఈడీ కీలక విషయాలు వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్ కింగ్ పిన్ అని ఈడీ ఆరోపించింది. సౌత్ గ్రూప్‌తో కలిసి మద్యం పాలసీలో అక్రమాలకు కేజ్రీవాల్ కుట్ర చేశారని సంచలన ఆరోపణలు చేసింది.సౌత్ గ్రూప్ నుండి ఆప్ నేత విజయనాయర్‌కు రూ.100 కోట్లు క్విక్ బ్యాక్ రూపంలో చేరాయని.. ఇందులో నుండి గోవా అసెంబ్లీ ఎన్నికల కోసం ఆప్ రూ.45 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించింది. వినోద్ చౌహన్ అనే వ్యక్తి నుండి హవాలా మార్గంలో రూ.45 కోట్లు నేరుగా ఆప్‌కు లబ్ధి చేకూరిందని ఈడీ పేర్కొంది. కాగా, ఈడీ దాఖలు చేసిన

వివరాలు 2లో

## ఉద్యోగులకు నిర్మలా సీతారామన్ శుభవార్త! లక్షల మందికి లాభం!



**తొలి అక్షరం/ఢిల్లీ,జూలై10:** ముచ్చటగా మూడో సారి అధికారం చేపట్టిన ఎన్డీఏ పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. మరికొన్ని రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది.ఈసారి బడ్జెట్ లో అన్ని వర్గాల వారికి మేలు కలిగేలా కీలక నిర్ణయాలు ఉండబోతున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ట్యాక్స్ పేయర్స్ కు కేంద్రం ప్రభుత్వం భారీ శుభవార్తను అందించేందుకు సిద్ధమవుతున్నది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీతం పొందుతున్న మధ్యతరగతి ప్రజలకు కొంత ఉపశమనం కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. కేంద్రం స్టాండర్డ్ డిడక్షన్ ను రూ. 70 వేలకు పెంచనున్నట్లు తెలుస్తోంది.రోజు రోజుకు ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు ఇలా ఏది చూసుకున్న కూడా తడిసి మోపడవుతోంది. జీతం పొందే మధ్య తరగతి ఉద్యోగులకు ఇది మరింత భారంగా మారుతోంది. ఈ క్రమంలోనే పన్ను మినహాయింపులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. స్టాండర్డ్ డిడక్షన్ అనేది జీతం పొందే వ్యక్తులకు అందుబాటులో ఉండే ఫ్లాట్ డిడక్షన్. ఈ మినహాయింపును క్లెయిమ్ చేయడానికి ఉద్యోగులు ఎటువంటి రుజువు లేదా పత్రాలను యజమాని లేదా ఐటీ విభాగానికి సమర్పించాల్సిన అవసరం లేదు.2018లో జీతం పొందే వ్యక్తులకు సంవత్సరానికి స్టాండర్డ్ డిడక్షన్ రూ. 40,000గా ఉండేది. 2019 మధ్యంతర బడ్జెట్‌లో, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి రూ. 50,000కి పెంచబడింది. 2023 బడ్జెట్ సమయంలో కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేలుగా ఉంచింది కేంద్రం. దీంతో టాక్స్ పేయర్లు ఎలాంటి ఆధారాలు సమర్పించకపోయినా రూ. 50 వేల వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు. ప్రస్తుతం కొత్త పన్ను విధానం ప్రకా రం.. రూ. 7 లక్షల వరకు ఆదాయం వచ్చే వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పుడు స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపుతో రూ. 7.70 లక్షల వరకు పన్ను ఉండదు. స్టాండర్డ్ డిడక్ష న్ పరిమితి పెంచితే లక్షలాది మంది ఉద్యోగులకు లాభం చేకూర నున్నది. మరి కేంద్రం స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని ఎంతమేరకు పెంచుతుందో తెలియాలంటే బడ్జెట్ వరకు వెయిట్ చేయాల్సిందే.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన నాగర్ కర్నూల్ ఎంపీ...



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10: నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎంపీ మల్లు రవి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. బుధవారం నాడు ఆయన సచివాలయంలో మంత్రితో బేటీ అయ్యారు. తన నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల పరిధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు అందుబాబులో ఉన్నాయని వెల్లడించారు. 17న కల్వకుర్తి పరిధిలోని కడ్తాల్‌లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ భవనం ప్రారం భానికి శ్రీధర్ బాబును ఆహ్వానించగా అయన ఆమోదం తెలిపారు.

## జర్నలిస్టులపై జబర్దస్తీ చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం..?

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. నిన్న బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద మహిళా జర్నలిస్టులతో దురుసు ప్రవర్తన.. ఇవాళ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఓ రిపోర్టర్ గల్లాపట్టి అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యమంటే జర్నలిస్టులపై జబర్దస్తీ చేయడమేనా అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉస్మానియాలో మళ్లీ ఉద్యమం నాటి దృశ్యాలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల బూట్ల చప్పుళ్లు, ముళ్లకంచెలు మళ్లీ అడగడుగునా దర్శనమివ్వటం చూస్తుంటే విద్యార్థులు మరో ఉద్యమంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పటం ఖాయమని వార్నింగ్ ఇచ్చారు. ఓయూలో అరెస్ట్ చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై పోలీసుల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ జర్నలిస్ట్ యూనియన్లు చేసే పోరాటానికి బీఆర్ఎస్ మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం కేజ్రీవాల్‌కు మరో బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

తాజా సప్లిమెంటరీ ఛార్జ్ షీట్‌లో కేజ్రీవాల్‌ను ఏ-37గా పేర్కొన్న ఈడీ.. ఆమ్ ఆద్మీ పార్టీని 38వ నిందితుడిగా చేర్చింది. ఇదే కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తావనను కేజ్రీవాల్ సప్లిమెంటరీ ఛార్జ్ షీట్‌లో ఈడీ మరోసారి తెరపైకి తెచ్చింది.

## 'రక్షించండి'.. గవర్నర్‌కు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కీలక లేఖ

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కీలక లేఖ రాశారు. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘ నేతలు, జర్నలిస్టులపై పోలీసులు దాడులు చేస్తున్నారని లేఖ ద్వారా గవర్నర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.ఈ విషయంలో మీరు జోక్యం చేసుకుని రాష్ట్రంలో ప్రాథమిక హక్కులను రక్షించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రిపేర్ అయ్యేందుకు తగిన సమయం లేదని గ్రూప్స్, డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా నిరుద్యోగులు ఆందోళన చేస్తోన్న విషయం తెలిసిందే. పలు చోట్ల నిరుద్యోగుల ఆందోళనలు ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టులు చేస్తున్నారు. నిరుద్యోగుల ఆందోళనలను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులను సైతం పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నేత దాసోజు గవర్నర్‌కు కంప్లైంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.



# భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

### సమన్వయంతో ముందుకు సాగండి

ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.

### రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎంవో అధికారులు మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను పూర్తిగా పక్షాళన చేస్తాం: మంత్రి దామోదర రాజనర్సింహా

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:నిర్జీవమైపోయిన ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను పూర్తి ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో కొత్త గా ఏర్పడిన తమ ప్రభుత్వం ఇప్పటికే 17 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లను నియమించినట్లు మంత్రి వెల్లడించారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న నాచారంలోని స్టేట్ ఫుడ్ ల్యాబ్‌ను గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని, త్వరలోనే తమ సర్కారు 10 మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లను అందుబాటులోకి తేనున్నట్లు స్పష్టం చేశారు. వీటి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజువారీగా సుమారు 200 ఫుడ్ సేఫ్టీ టెస్టులను నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. స్ట్రీట్ వెండర్లుకు ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు తీసుకునేలా అవగాహన ను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. హొటల్స్, రెస్టారెంట్స్, ఆహార పదార్థాల తయారీ సంస్థల యాజమాన్యాల



అసోసియేషన్ ప్రతినిధులతో ఫుడ్ సేఫ్టీపై రాష్ట్ర సచివాలయంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో బోర్డింగ్ హాస్టల్స్, క్యాంటీన్లు లను తనిఖీలను మున్ముందు మరింత ముమ్మరం చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 387 హాస్టల్స్‌పైన తనిఖీలు నిర్వహించి, ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు విధిగా కలిగి ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఆహారాన్ని కల్తీ చేసే సంస్థల లైసెన్లను రద్దు చేస్తాయాలంటూ మంత్రి అల్టిమేటం జారీ చేశారు. తమ సర్కారు ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా వైద్య, ఆరోగ్యశాఖ కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

## సికింద్రాబాద్ ఎంపీ టికెట్ ఇస్తే గెలిచేవాడిని: వీహెచ్

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:గత ఎనిమిదేళ్లలో తనకు ఒక్క పదవీ లేదని.. రాజ్యసభ ఎంపీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీ టికెట్ తనకు ఇస్తే గెలిచేవాడినని వ్యాఖ్యానించారు.గాంధీభవన్‌లో మీడియాతో వీహెచ్ మాట్లాడారు. టికెట్ విషయంలో తనకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ పర్యటనకు వస్తున్న కురియన్ కమిటీ తొలుత ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలును కలవాలన్నారు."టీ20 వరల్డ్‌కప్ గెలిచిన టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు. జట్టు సభ్యుడైన హైదరాబాదీ సిరాజ్‌కు ఇంటి స్థలం, ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. దేశంలో క్రికెట్‌కు మంచి క్రేజ్ ఉంది. తెలంగాణలో క్రీడలను సీఎం ప్రోత్సహించాలి. రాష్ట్రంలో హైదరాబాద్‌లో తప్ప ఎక్కడా క్రికెట్ స్టేడియం లేదు. ఏపీలో 12 ఉన్నాయి. తెలంగాణలోని ప్రతి జిల్లాలో స్టేడియం నిర్మాణానికి 12 ఎకరాల స్థలాన్ని సీఎం కేటాయించాలి. గతంలో క్రీడలను కేటీఆర్ ప్రోత్సహించలేదు.. ఎకరం భూమి కూడా కేటాయించలేదు. అసెంబ్లీ సమావేశాల్లో క్రీడలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించాలి. రుణమాఫీ చేస్తున్న రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు" అని వీహెచ్ తెలిపారు.



## ఐటీ రిటర్న్స్ దాఖలు చేసే రైతులకు బిగ్ రిలీఫ్.. గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి తుమ్మల



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:రైతులకు పంట పెట్టుబడి సాయం కింద నగదు అందించే రైతు భరోసా స్కీమ్ గైడ్‌లైన్స్ రూపొందించేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ విధివిధానాల రూప కల్పన కోసం జిల్లాల పర్యటన చేసి రైతులు, మేధావులు ఇతరుల నుండి అభిప్రాయాలు స్వీకరిస్తుంది.అయితే, ఐటీ రిటర్న్ దాఖలు చేసిన వారు రైతు భరోసా స్కీమ్‌కు అనర్హులని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై మంత్రి తుమ్మల క్లారిటీ ఇచ్చారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసిన వారికి రైతు భరోసా ఇవ్వరని జరుగుతోన్న ప్రచారమంతా అవాస్తవమని కొట్టి పారేశారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసిన రైతులకు రైతు భరోసా స్కీమ్‌కు అనర్హులనేది ఫేక్ ప్రచారమన్నారు. ఐటీ రిటర్న్ దాఖలు చేయడం వేరు, ఐటీ చెల్లించడం వేరన్నారు. పిల్లల చదువులు, ఇతరత్రా పనుల కోసం రైతాంగం ఐటీ రిటర్న్ దరఖాస్తు చేసుకుంటారని, అటువంటి రైతులకు ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు.

## తీవ్రంగా గాయపడ్డ కరెంటు లైన్‌మెన్ నాగు



తొలి అక్షరం/గూడూరు,జూలై10: గూడూరు నుండి అయోధ్య పురం పెట్రోల్ బంక్ వద్ద బోల్లెపల్లికి చెందిన కరెంటు లైన్ మెన్ నాగు ద్విచక్ర వాహనానికి రోడ్డుప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం గూడూరు హాస్పిటల్ లో చికిత్స జరుగుతుంది.

## రైతు బంధు కార్యాలయాన్ని ప్రారంభించిన చైర్మన్ బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి



తొలి అక్షరం/గూడూరు,జూలై10:గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో రైతు బంధు సహాయక సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి రైతు బంధు కార్యాలయం భవనంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,కార్యవర్గ సభ్యులు. సహకార సంఘం సభ్యులు హాజయ్యారు.

## పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్



తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూలై11:నర్సంపేట నియోజకవర్గం గురిజాల గ్రామంలో ముదిరాజ్ కుల పెద్దమ్మ తల్లి బోనాల పండగ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలో ముదిరాజ్ మహిళలు కలిసి కట్టుగా పెద్దమ్మ తల్లి బోనాలు ఎత్తుకొని మొక్కులను కలిసికట్టుగా ఆనందంగా చెల్లించుకొవడం జరిగింది.అదేవిధంగా ముదిరాజ్ కులసంఘ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## కనీస వేతనాలు అమలు చేయాలి




తొలి అక్షరం/పాపన్నపేట,జూలై10: కనీస వేతనాలు అమలు చేయాలని. నాలుగు లేబర్ కోడ్లలను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.దేశ వ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం పాపన్న పేట లో కార్మిక డిమాండ్లపై నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు పెంటమ్మ ,దుర్గ,శివలీల మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మంజుల,సుగుణ, శ్యామల, నవనీత, లలిత, లక్ష్మి,మంజుల,చంద్రకళ,తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా లూయిస్ వర్ధంతి

తొలి అక్షరం/పాపన్నపేట,జూలై10: లూయిస్ డాగురె 173 వ వర్ధంతి సందర్భంగా పాపన్నపేట మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నర్సాగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఏడుపాయల కమాన్ వద్ద కెమెరా సృష్టికర్త లూయిస్ జూకాస్ మండే డాగురే ఫోటో కి పువ్వులు సమర్పించారు. ఘనంగా వర్ధంతి నిర్వహించారు. ఇందులో భాగంగా మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,కార్యదర్శులు నాగరాజు, శ్రీకాంత్,కోశాధికారి మహేష్ గౌడ్,ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.






# పదోన్నతి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం

తొలి అక్షరం/దంతాలపల్లి,జూలై8:దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల ఉన్నత పాఠశాలలో సాధారణ బదిలీలు,పదోన్నతుల్లో భాగంగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకట రాజయ్య అధ్యక్షతన వీడ్కోలుసమావేశం ఏర్పాటు చేశారు.హిందీ భాషా పండితులు ఎస్ కే జాఫర్ అలీ,తెలుగు భాషా పండితులు కే.శోభారాణి పదోన్నతి పై గుర్తురు, చీకటాయపాలెం పాఠశాలకు వెళ్ళరు.ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కే.వెంకన్న బదిలీపై దంతాలపల్లి పాఠశాలకు వెళ్లడం జరిగింది.ఈ సంద్భంగా ప్రధానోపాధ్యాయులు సభాధ్యక్షులు వెంకట్రాజయ్య మాట్లాడుతూ...పాఠశాలకు మౌలిక వసతుల రూపకల్పన లోను పాఠశాల అభివృద్ధికి, వెంకన్న,జాఫర్ అలీ చేసిన సేవలను కొనియాడుతూ వారు లేని లోటు ఈ పాఠశాలలో స్పష్టంగా ఉంటుందని కొనియాడినారు.వారు ఎక్కడ ఉన్నా వృత్తి నిబద్ధతతో విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించడం జరిగింది. అనంతరం స్టాఫ్ సెక్రటరీ వై.హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...వీడ్కోలు పొందిన ఉపాధ్యాయులు వెళ్లిన పాఠశాలలో కూడా ఇదేవిధంగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరుకున్నారు. కుమ్మరి కుంట్ల పాఠశాలకు బదిలీలలో భాగంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు వేరే పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువామెమోంటో గిఫ్టులతో సన్మానం చేశారు.సన్మానమును గ్రహించిన ఉపాధ్యాయులు మీరు చేసిన సన్మానము మరువలేనిదని అన్నారు.ఎక్కడ ఉన్న మీ అభివృద్ధి నీ కాంక్షించే వారము ఉపాధ్యాయులని బోధించారు. విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు,పాటలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.రమేష్,యాక మల్లయ్య, బి.వెంకన్న,రజనీకాంత్ పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

- జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన
- తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేత

తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై10: జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జడ్చర్ల మున్సిపాలిటీ లో మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట జడ్చర్ల మున్సిపాలిటీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు నాయకత్వంలో నిరసన వ్యక్తం చేశారు.ధర్నా నిర్వహించి స్థానిక తహసిల్దార్ సత్య నారాయణ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాల మహబూబ్ నగర్ జిల్లా




అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ..కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల డిమాండ్లు,స్థానిక సమస్యలతో కూడ జోడించి వినతి పత్రం సహా అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ స్పందిస్తూ కార్మికుల సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు సత్తయ్య మున్సిపల్ యూనియన్ నాయకులు జడ్చర్ల పట్టణ కమిటీ అధ్యక్షులు మహేష్,ఉపాధ్యక్షులు కేశవులు,అలివేలుఎస్ యాదమ్మ,అంజమ్మ,గిద్ద శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ,బిల్ కలెక్టర్లు రమేష్ గౌడ్, చిట్యాల శ్రీను,మల్లికార్జున్,మణిదీప్,వాటర్ సప్లై విభాగం ఫిట్టర్ యాదయ్య,వాటర్ మెన్ చంద్రమౌళి, వెంకటయ్య,ప్రకాష్ జవాన్,కార్మికులు మంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి

తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూలై10: కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ మార్తినేని ధర్మరావువరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ రాష్ట్ర నాయకు లు కాళి ప్రసాద్ పెసరు విజయ చంద్ర రెడ్డి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతులు ఎదు రుకుంటున్న సాదబైనామ సమస్య ను పరిష్కరించాలని డిమాండ్



చేశారు.రైతులకు 2 లక్షల ఋణ మాఫీని వెంటనే అమలు చెయ్యాల ని డిమాండ్ చేసారు.రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్ రబీకలు పుకా ని15 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించాలి.రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇస్తా అని చెప్పిన హామిని వెంటనేఅమలుచెయ్యాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చెయ్యాలని వినతి పత్రం అందజేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-సిఐటియు మండల కార్యదర్శి ఐ ఇసంపల్లి సైదులు

-తహసీల్దార్‌కు వినతి అంగన్వాడీ కార్యకర్తల ర్యాలీ

తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై10: కేంద్ర ప్రభుత్వ రంగ శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం నెల్లికుదురు మండల కేంద్రంలో సిఐటి యు ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతిభవనం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసిల్దార్ కోడిచితల రాజు కు అందజేశారు.అనంతరం సిఐటియు నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు పాల్గొన్ని మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని విమర్శించారు. అంగన్వాడి గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు కేంద్ర ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వివిధ శాఖల కార్మికులకు ఇచ్చిన హామీలు ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగ భద్రత కల్పించాలి కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలి పర్మినెంట్ చేయాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి 51 జీవోను అమలు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కర్ణను ఆపాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి,వీరలక్ష్మి,గ్రామపంచాయతీ అధ్యక్ష,కార్యదర్శులు,ఎల్లయ్య,మారబోయిన శ్రీనివాస్, పాషా,హెచ్. మధు, నరసయ్య, ఐకెపి,వివో,ఏలు హనుమంతు,రాధిక,కవిత,మంజులలు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సంస్కృతికి మూలం భారతీయ నృత్యం


**- మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు**

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూలై10: భారతీయ నృత్యాలు అనాదిగా వస్తున్న పరంపర అని, శాస్త్రీయ నృత్యాలు జాతి మహనీయ మహర్షుల వరాలని అన్నారు.విదేశీయులు కూడా మన సంస్కృతి పట్ల ఆకర్షితులు అవుతున్నారని,విదేశాల్లో తాను సందర్శించడం జరిగినప్పుడు మన కళల పట్ల వారి కున్న గౌరవాన్ని అనేక చోట్ల గమనించానని ఎన్.రామచందర్ రావు అన్నారు.నల్లకుంట శ్రీ శృంగేరి శంకర్ మఠం సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్,శ్రీ వాణి నృత్య నికేతన్ నంది కళ క్షేత్ర సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.నందిని నంది నృత్యలను అద్భుతంగా నర్తించి ప్రశంసలు అందుకున్నారు.రమా వాణి ఆధ్వర్యంలో ఆమె శిష్యురాళ్లు చక్కగా అభినయించి. పలు నృత్యలను కన్నుల పండువగా ప్రదర్శించారు.శ్రీ శృంగేరి శంకర్ మఠం కార్యనిర్వహణా అధికారి కృష్ణారావు సౌజన్యంతో జరిగిన కార్యక్రమము లో ఎన్.రామచందర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేయగా, ప్రముఖ కవి రఘుశ్రీ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా మాడుగుల గురునాథ్ శర్మ కర్ణాటక బాంక్ మేనేజర్,ప్రసన్న యూరో కిడ్స్ ప్రిన్సిపాల్,రత్నమాల,పాల్గొని కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందచేశారు.సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి వందన సమర్పణ చేశారు.



# బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

**- సిఐటియు తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ - కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వోకు వినతి**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై10:** నియంతత్వ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా మండల డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. వినతి తీసుకున్న వెంటనే స్పందించిన డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మార్క సంబయ్యతో కలిసి జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల పైన అధిక భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ ను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్లను వేల వేయడాన్ని నిలుపుదల చేసి సింగరేణికి నేరుగా నిధులు కేటాయించాలనిఅన్ని రంగాల కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని అన్నారు. అంతేకాకుండా మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి.. జిపి కార్మికులకు వేతనాలను పెంచాలని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్నట్లుగా సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ హయ్యర్ పెన్షన్ చెల్లించాలని... కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు.గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిళ్లు అందజేస్తానని చెప్పి నేటికీ అందజేయలేదని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన స్పందించి వెంటనే ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి మోటర్ సైకిల్ అందజేయాలని నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటుతున్నప్పటికీ కార్మిక శాఖ మంత్రిని నియమించకుండా జాప్యం చేయడం వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని వెంటనే కార్మిక శాఖ మంత్రిని ఏర్పాటు నియమిస్తే కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డొనుక దర్గయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్యలు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల డిగ్రీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు ఉన్నత విద్య ద్వారా మహోన్నతంగా ఎదిగే అవకాశం

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై10:**విద్య ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేద, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య అందించడానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వేసిన బాటలు ఈ రోజు రహదారులుగా మారాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తే, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇచ్చి డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యేలా ప్రోత్సహించారని ఆయన గుర్తుచేశారు. వారి బాటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత విద్య అందించడానికి కృషి చేస్తున్నారని, బీసీలకు ఉచితంగా ఉన్నత విద్యను అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇచ్చిన హామీల మేరకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థ సొసైటీలో మొత్తం 29 డిగ్రీ కాలేజీలు ఉండగా వాటిలో పురుషుల కోసం 14 కాలేజీలు , మహిళల కోసం 15 కాలేజీలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ డిగ్రీ కాలేజీల్లో 31 కోర్సులు అందిస్తున్నామని, మొదటి సంవత్సరంలో 9120 సీట్లు ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రకారం సీట్లు భర్తీ చేస్తున్నామన్నారు. సీట్ల భర్తీ కోసం ఇప్పటికే రెండు విడుతలుగా కౌన్సిలింగ్ నిర్వహించామని,మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, ఏ జిల్లా విద్యార్థులు ఆయా జిల్లాలో కాలేజీలకు వెళ్లి డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చని ఆయన సూచించారు. పురుషుల కోసం నిర్మల్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, జనగాం, మెదక్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ, భూపాల్ పల్లి, నాగర్ కర్నూల్, భద్రాద్రి, మంచిర్యాల, భువనగిరి, నారాయణపేట, వికారాబాద్ జిల్లాలో ఉన్నాయని, మహిళల కోసం సిద్దిపేట, కరీంనగర్, జనగాం, ఖమ్మం, నిజామాబాద్, మేడ్చల్, హైదరాబాద్, వనపర్తి, ములుగు, కామారెడ్డి, పెద్దపల్లి, మహబూబాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సూర్యాపేట, జోగులాంబ అలంపూర్, సంగారెడ్డి జిల్లాలో డిగ్రీ కాలేజీలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో రెగ్యురల్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి కోర్సులు కూడా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు అందిస్తూ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ ఇస్తామని ఆయన చెప్పారు. మొదటి సంవత్సరం నుండి సివిల్స్, గ్రూప్స్, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ, పీజీ ప్రవేశ పరీక్ష కోచింగ్, ఉన్నత ఉద్యోగాలకు అవసరమైన కెరీర్ గైడెన్స్ అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తూ, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ, ప్లేస్‌మెంట్స్ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, సీసీంబ్ , ఐఐ సి టి మొదలైన ప్రీమియర్ ఇన్‌స్టిట్యూషన్‌లు సందర్శించేలా ఎడ్యుకేషనల్ టూర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాఫ్ట్ వేర్ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు బీసీ గురుకుల డిగ్రీ విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని ఆయన చెప్పారు. చదువుతో పాటుగా కో-కరిక్యులమ్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, గ్రూప్



డిస్కషన్, క్విజ్, డిబేట్, సోలో/గ్రూప్ డ్యాన్స్‌లు, భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలు, సంగీత వాయిద్యాలు, సంగీతం, గానం, చిత్రలేఖనం మొదలైన సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహిస్తూ ఆసక్తి, ప్రతిభ గల వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నేలా శిక్షణ, ప్రోత్సాహం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన బోధన అందించేలా 339 మంది రెగ్యులర్ డిగ్రీ కాలేజీ లెక్చరర్లను ప్రభుత్వం నియమించిందని మంత్రి పేర్కొన్నారు. బీసీలు ఉన్నత విద్య ద్వారా మహోన్నతంగా ఎదిగేలా అన్ని విధాలా కృషి చేస్తామని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఉన్నత విద్య అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల డిగ్రీ కాలేజీల్లో చేర్చాలని ఆయన సూచించారు.

# గాయత్రి బ్యాంక్ వారి నిర్భయ ఇన్సూరెన్స్ చెక్కుని ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్



**తొలి అక్షరం/కోరుట్ల, జులై 10:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెట్ పల్లి గాయత్రి బ్యాంకు వారి ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకు మ ఖాతాదారులు అయిన అందే గణేష్ గ్రామం పకీర్ కొండాపూర్ కొన్ని నెలల క్రితము ఇందల్వాయి దగ్గర లారీ యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది.గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారులకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నది. అతనికి సంబంధించిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ని నామిని అయినా భార్య అందే నదియాకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చే బ్యాంకు ఇన్సూరెన్స్ చెక్కును ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపచేయడం చాలా మంచి పాలసీ అన్నారు. ఇటువంటి గాయత్రి బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని అన్నారు. ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన బ్యాంకు మేనేజర్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్, కావ్యనందు. మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి ,గుంతి దేవేందర్ నోముల లక్ష్మారెడ్డి, దశరథ్ రెడ్డి, డబ్బా నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ

**తొలి అక్షరం/హనుమకొండ, జూలై 10:** వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని తన సొంత గ్రామమైన వంచనగిరిలోని కోట గండి మైసమ్మ బోనాలు సందర్భంగా బోనం ఎత్తుకొని బయలుదేరి తల్లికి మొక్కులు సమర్పించిన అటవీ,పర్యావరణ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రకృతి పట్ల తెలంగాణ ప్రాంతానికున్న ఆరాధనకు, తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక తత్వానికి బోనాల ఉత్సవాలు నిదర్శనంగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను, వైభవాన్ని బోనాలు జగద్వితం చేశాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ప్రకృతిని తల్లిగా భావిస్తూ, బోనాలతో అమ్మవార్లకు పండుగ చేసే ఆచారం శతాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్నదనీ మంత్రి తెలిపారు. కోట గండి మైసమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ప్రజలు సుఖ సంతోషాలతో సకల సంపదలతో సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి సురేఖ ప్రార్థించారు.



# మురళి నాయక్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**- తొర్రూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి**



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై10:** త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మహబూబాద్ 102 నియోజకవర్గ ప్రాంతం నుండి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించాలని తొర్రూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలద్రీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభ్యర్థించారు. ఆయన బుధవారం మండల కేంద్రము లో మాట్లాడుతూ...విద్యావేత్త ప్రజల మనస్సును దోచుకున్న నాయకులు కార్యకర్తలుఅంటే పరితపించి, ప్రాణంగా ప్రేమించే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అందువల్ల వచ్చే మంత్రివర్గ విస్తరణ లో మంత్రి గా అవకాశం కల్పించాలని ప్రజాప్రజల తరఫున కోరుతున్నాన్నరు.

# కరెంట్ షాక్‌తో మహిళ మృతి

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై10:** జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన నర్ల అంజమ్మ 45 తన ఇంట్లో కరెంటు వచ్చింది బల్బు వెలిగించేందుకు స్విచ్ వేసింది.ఈ క్రమంలో ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది.వెంటనే జడ్చర్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే పరిస్థితి విషమంగా ఉందని మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించాలని జడ్చర్ల ప్రభుత్వ వైద్యులు సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది.మృతురాలికి ఒక కోడుకు,ఒక కమరి ఉన్నారు.

# నేడు శ్వేతార్కలో స్కంద పంచమి

**తొలి అక్షరం/హనుమకొండ, జూలై 10:** స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు (గురువారం) స్కంద పంచమి పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్కంద పంచమి పూజలు విశేషంగా నిర్వహిస్తామని దేవాలయ ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్ చెప్పారు ఉదయం పంచామృత పంచవర్ణ ఉదయం పంచామృత పంచవర్ణ అభిషేకం అనంతరం మూలమంత్ర హవనాలు విశేష ప్రత్యేక పూజలు జాతకరీత్యా కుజదోషరీత్యా ఎటువంటి సంతాన సమస్యలు, వివాహ సమస్యలు ఉన్నవారు ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు దేవాలయ సమాచార కేంద్రం లేదా 9347080055 అనే ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరు రేపు ప్రాతఃకాల సమయంలో పూజలు ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

**తొలి అక్షరం/హనుమకొండ, జూలై 10:**ఇటీవల వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన తోట జనార్ధన్ మృతి చెందిన విషయం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఇల్లంద గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో రంగు సరోజన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండి నరసమ్మ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధిలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# మళ్లీ ఆ తప్పిదమే మా కొంపముంచింది: సికందర్ రాజా



ఫీల్డింగ్‌లో చేసిన తప్పిదాలే తమ ఓటమిని శాసించాయని జింబాబ్వే కెప్టెన్ సికందర్ రాజా అన్నాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మూడో టీ20లో టీమిండియా 23 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన సికందర్ రాజా.. మళ్లీ ఫీల్డింగ్‌లోనే తప్పిదాలు చేశామని చెప్పాడు.'మళ్లీ ఫీల్డింగ్‌లోనే తప్పిదాలు చేశాం. వాస్తవానికి మా బలమే ఫీల్డింగ్. కానీ ఈ రోజు స్థాయికి తగ్గట్లు ఫీల్డింగ్ చేయలేకపోయాం. దాంతో అదనంగా 20 పరుగులు ఇచ్చుకున్నాం. చివరకు 23 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యాం. మా టాపార్డర్ బ్యాటింగ్‌లోనూ సమస్యలున్నాయి. కానీ మా టాపార్డర్ బ్యాటర్లపై నాకు పూర్తి నమ్మకం ఉంది. త్వరలోనే వారు సత్తా చాటుతారు. గతేడాదిగా టాపార్డర్‌లో మేం 15 మంది ఓపెనింగ్ జోడీలను ప్రయత్నించాం.దేశంలో చాలా క్రికెట్ టోర్నీలు జరుగుతున్నాయి. క్లబ్ క్రికెట్ పుంజుకుంది. నాతో సహా మా ఆటగాళ్లు బాధ్యతగా ఆడాల్సిన సమయం ఇది. కుర్రాళ్లు తప్పులు చేయడం సహజమే. కానీ సీనియర్ ప్లేయర్లు బాధ్యత తీసుకోవాలి. సమస్యను పరిష్కరించేందుకు మరో సమస్యను సృష్టించవద్దు. అందుకే మేం ముగ్గురు ఓపెనర్లను తీసుకున్నాం. ఓపెనర్లు పరుగులు చేయాలి. ముజరబని అసాధారణ ఆటగాడు. కొన్నిసార్లు అనుకున్న ఫలితాలు రావు. కానీ సుదీర్ఘ ప్రయాణంలో రావాల్సినప్పుడు రివార్డ్స్ దక్కుతాయి.'అని సికందర్ రాజా చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 182 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(49 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 66) హాఫ్ సెంచరీతో రాణించగా.. రుతురాజ్ గైక్వాడ్(28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49), యశస్వి జైస్వాల్(27 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36) కీలక ఇన్నింగ్స్ ఆడారు.జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని(2/25), సికందర్ రాజా(2/24) రెండేసి వికెట్లు తీసారు. అనంతరం జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 159 పరుగులు చేసి ఓటమిపాలైంది. డియోన్ మైర్స్(40 బంతుల్లో 5 ఫోర్లతో 43 నాటౌట్), క్లైవ్ మదండే(26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37) టాప్ స్కోరర్లుగా నిలవగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(3/15) వికెట్లు తీయగా..ఆవేశ్ ఖాన్(2/22) రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్(1/15) ఓ వికెట్ తీసాడు.

# రోహిత్ శర్మను వెనక్కు నెట్టేసిన యశస్వీ.. అతడే టాప్!




భారత యువ ఆటగాడు యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. కెప్టెన్ రోహిత్ శర్మను ( సైతం వెనక్కు నెట్టేసి టాప్ లేపేశాడు.అన్ని ఫార్మాట్లలో కలుపుకొని.. ఈ ఏడాదిలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా చరిత్రపుటలకెక్కాడు. జింబాబ్వేతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో 36 పరుగులు చేసి.. అతను ఈ రికార్డ్‌ని తన పేరిట లిఖించుకున్నాడు. మొత్తం 14 ఇన్నింగ్స్‌ల్లో అతను 65.23 సగటున 85.82 స్ట్రైక్‌రేట్‌తో 848 పరుగులు చేశాడు.ఇంతకుముందు ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ 844 పరుగులతో (27 ఇన్నింగ్స్‌ల్లో) అగ్రస్థానంలో ఉండేవాడు. కానీ.. యశస్వీ అతడ్ని దాటేసి, నంబర్ వన్ ప్లేస్‌ని కొట్టేశాడు. ఇక టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాదిలో అతను 22 ఇన్నింగ్స్‌ల్లో 833 పరుగులు చేశాడు. రోహిత్ తర్వాత శ్రీలంక ప్లేయర్ కుసల్ మెండిస్ 833 పరుగులతో (26 ఇన్నింగ్స్) నాలుగో స్థానంలోనూ, ఆఫ్ఘనిస్తాన్ ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 773 పరుగులతో (25 ఇన్నింగ్స్) ఐదో స్థానంలోనూ నిలిచారు.ఇక్కడ విశేషం ఏమిటంటే.. జైస్వాల్ కేవలం 14 ఇన్నింగ్స్‌ల్లోనే అంత భారీ స్కోరు చేయడం. మిగతా బ్యాటర్లందరూ 20కి పైగా ఇన్నింగ్స్‌లు ఆడితే.. 14 ఇన్నింగ్స్‌ల్లోనే అతను 800 పరుగుల మైలురాయిని దాటేసి, అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇదే దూకుడు కొనసాగిస్తే.. బహుశా అతడు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక స్కోరుని నమోదు చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరి.. ఈ ఏడాది ముగిసేలోపు అతడు ఎన్ని పరుగులు చేస్తాడో చూడాలి.ఈ ఏడాదిలో ఇప్పటివరకూ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లు, యశస్వీ జైస్వాల్: 848 పరుగులు (14), ఇబ్రహీం జద్రాన్: 844 పరుగులు (27), రోహిత్ శర్మ: 833 పరుగులు (22), కుసల్ మెండిస్: 833 పరుగులు (26),రహ్మనుల్లా గుర్బాజ్: 773 పరుగులు (25)

# రోహిత్‌కు డెడ్‌లైన్.. కోహ్లీకి కండీషన్.. గంభీర్ ఎంట్రీతో మారిన సీన్.. రిటైర్మెంట్‌పై కీలక అప్‌డేట్?




టీమిండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంపికయ్యాడు. ఈ ఎంపిక తర్వాత, భారత జట్టులోని ఇద్దరు ప్రముఖుల భవిష్యత్తు గురించి చర్చలు ప్రారంభమయ్యాయి.ఈ చర్చల మధ్య రోహిత్ శర్మ మరో ఏడాది పాటు మాత్రమే టీమిండియా తరపున ఆడతాడంటూ ఓ వార్త బయటకు వచ్చింది. అంటే 2025 వరకు మాత్రమే గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో రోహిత్ శర్మ కనిపించనున్నాడు. వచ్చే ఏడాది జూన్ నెలలో అతను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.దీని కారణంగా, రాబోయే రెండు ఐసీసీ టోర్నమెంట్లలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కనిపిస్తాడని ఇటీవల జై షా బహిరంగ ప్రకటన కూడా చేశాడు. ఈ ప్రకటన ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ వరకు మాత్రమే హిట్‌మ్యాన్ టీమిండియాను నడిపిస్తాడు.దీని తర్వాత భారత వన్డే, టెస్టు జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు ఎవరు చేపట్టనున్నారో తెలియాల్సి ఉంది. అంటే జూన్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత టీమిండియా నాయకత్వంలో మార్పు రావడం దాదాపు ఖాయం.

## హిట్‌మ్యాన్ పదవీ విరమణకు గడువు?

37 ఏళ్ల రోహిత్ శర్మ వచ్చే ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉంది. ఒకవేళ రిటైర్మెంట్ తీసుకోకపోయినా.. ఆ తర్వాత 38 ఏళ్ల రోహిత్ శర్మను జట్టు ఎంపికకు పరిగణనలోకి తీసుకోరనే చెప్పాలి. ఎందుకంటే గౌతమ్ గంభీర్ కోచ్ పదవిని చేపట్టడానికి ముందు, కొత్త జట్టును నిర్మించడానికి సీనియర్ ఆటగాళ్లను అనుమతించాలనే డిమాండ్‌ను బీసీసీఐ ముందుకు తెచ్చింది.ఈ డిమాండ్‌ను తీర్చేందుకు బీసీసీఐ కూడా అంగీకరించినట్లు సమాచారం. దీని ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తయిన తర్వాత భారత వన్డే జట్టులో గణనీయమైన మార్పు ఉండవచ్చు. ఎందుకంటే 2027 వన్డే ప్రపంచకప్ గెలవాలన్నది గౌతమ్ గంభీర్ పెద్ద కల. అందుకోసం వచ్చే ఏడాది నుంచే కొత్త టీమ్‌ని తయారు చేయబోతున్నారు.కాబట్టి, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ శర్మ వన్డే జట్టుకు దూరంగా ఉంటాడని చెప్పవచ్చు. అలాగే, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత అతను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. రోహిత్ శర్మ వచ్చే ఏడాది మాత్రమే టీమిండియాకు ఆడబోతున్నాడని చెప్పొచ్చు.

## విరాట్ కోహ్లీ స్టోరీ ఏంటి?

ఇప్పటికే టీ20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ వన్డే, టెస్టు క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వచ్చే వన్డే ప్రపంచకప్ కోసం కొత్త జట్టును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఉన్న గంభీర్ వన్డే జట్టు ఎంపిక కోసం కోహ్లీని పరిశీలిస్తాడా అనేది ప్రశ్నగా మారింది.ఎందుకంటే విరాట్ కోహ్లీకి ఇప్పుడు 35 ఏళ్లు. 2027 వన్డే ప్రపంచకప్ నాటికి అతనికి 38 ఏళ్లు. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత కింగ్ కోహ్లీ వన్డే జట్టులోకి వస్తాడా అన్నది అనుమానంగానే ఉంది. అయితే, టెస్టు క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కొన్నాళ్లు కొనసాగవచ్చు.కాబట్టి, గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎక్కువ కాలం కనిపించరని చెప్పొచ్చు. హిట్‌మ్యాన్ కోసం జూన్‌లో ఇక్కడ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ జరగనుండగా, విరాట్ కోహ్లీ భవిష్యత్తు అతని ప్రదర్శనపైనే నిర్ణయం కానుందని తెలుస్తోంది.

# చెలరేగిన శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్!



జింబాబ్వేతో మూడో టీ20లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్(49 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 66) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో టీమిండియా 183 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 182 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీకి తోడుగా రుతురాజ్ గైక్వాడ్(28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49), యశస్వి జైస్వాల్(27 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని(2/25), సికందర్ రాజా(2/24) రెండేసి వికెట్లు తీసారు.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించింది. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో యశస్వి జైస్వాల్(36) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ(10) తీవ్రంగా నిరాశపరిచాడు.గత మ్యాచ్‌లో విధ్వంసకర శతకంతో చెలరేగిన అభిషేక్ శర్మ.. ఈ మ్యాచ్‌లో ఆ జోరును కొనసాగించలేకపోయాడు. ఓపెనర్‌గా కాకుండా ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్ పంపించడంతో స్వేచ్ఛగా ఆడలేకపోయాడు. సికందర్ రాజా బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ సాయంతో శుభ్‌మన్ గిల్ 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.అనంతరం దూకుడుగా ఆడిన ఈ జోడీ వేగంగా పరుగులు చేసింది. మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించిన అనంతరం శుభ్‌మన్ గిల్‌ను ముజరబని ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సంజూ శాంసన్‌తో దూకుడుగా ఆడిన రుతురాజ్ గైక్వాడ్ ఒక్క పరుగు దూరంలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఆఖరి ఓవర్‌లో భారీ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రెండు బౌండరీలతో సంజూ శాంసన్.. జట్టు స్కోర్‌ను 180 పరుగులు ధాటించాడు.

# టాప్-10లో నలుగురు టీమిండియా ప్లేయర్లు.. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం ఎవరిదంటే?



ఐసీసీ కొత్త టీ20 ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ఈసారి టాప్-10 జాబితాలో నలుగురు భారతీయులు చోటు దక్కించుకున్నారు. కానీ, ఏ భారత ఆటగాడు కూడా అగ్రస్థానాన్ని దక్కించుకోకపోవడం విశేషం. అంటే, గతేడాది ఆల్ రౌండర్ల జాబితాలో మొదటి స్థానంలో ఉన్న హార్దిక్ పాండ్యా ఈసారి రెండో స్థానానికి పడిపోయాడు. అలాగే, గతంలో టీ20 బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ కూడా ఈసారి రెండో స్థానంలో నిలిచాడు.జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల నుంచి తప్పుకున్న యశస్వి జైస్వాల్ టాప్-10 నుంచి నిష్క్రమించాడు. కాగా, జింబాబ్వేతో జరిగిన 2వ టీ20 మ్యాచ్‌లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచిన రుతురాజ్ గైక్వాడ్ 13 స్థానాలు ఎగబాకి టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాడు. దీని ప్రకారం టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్ జాబితా ఎలా ఉందో ఓసారి చూద్దాం..

## టీ20 20 బ్యాటర్‌ల టాప్-10 జాబితా..

ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా)- 844 రేటింగ్, సూర్యకుమార్ యాదవ్ (భారతదేశం) - 821 రేటింగ్, ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్)- 797 రేటింగ్, బాబర్ ఆజం (పాకిస్తాన్)- 755 రేటింగ్, మహ్మద్ రిజ్వాన్ (పాకిస్తాన్)- 746 రేటింగ్, జోస్ బట్లర్ (ఇంగ్లండ్)- 716 రేటింగ్, రుతురాజ్ గైక్వాడ్ (భారతదేశం) - 662 రేటింగ్, బ్రాండన్ కింగ్ (వెస్టిండీస్)- 656 రేటింగ్, జాన్సన్ చార్లెస్ (వెస్టిండీస్)- 655 రేటింగ్, ఐడెన్ మార్క్రామ్ (దక్షిణాఫ్రికా)- 646 రేటింగ్, టీ20 బౌలర్ల జాబితాలో భారత్ నుంచి ఈసారి ఒక్కడే టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాడు. గతసారి 9వ స్థానంలో ఉన్న కుల్దీప్ యాదవ్ ఈసారి టాప్-10 నుంచి నిష్క్రమించాడు. అయితే అక్షర్ పటేల్ 9వ స్థానంలో నిలిచాడు. దీని ప్రకారం టీ20 బౌలర్ల కొత్త ర్యాంకింగ్ జాబితా ఇలా ఉంది.

## టీ20 బౌలర్ల టాప్-10 జాబితా..

ఆదిల్ రషీద్ (ఇంగ్లండ్)- 718 రేటింగ్, హెన్రిక్ నోకియా (దక్షిణాఫ్రికా)- 675 రేటింగ్, వనిందు హసరంగా (శ్రీలంక)- 674 రేటింగ్, రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్)- 668 రేటింగ్, జోష్ హాజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా) - 662 రేటింగ్, అకీల్ హొసెన్ (వెస్టిండీస్)- 659 రేటింగ్, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా)- 654 రేటింగ్.ఫజల్హాక్ ఫరూకీ (ఆఫ్ఘనిస్తాన్)- 645 రేటింగ్,అక్షర్ పటేల్ (భారతదేశం)- 644 రేటింగ్, మహేష్ తీక్షణ (శ్రీలంక)- 644 రేటింగ్, రెండో స్థానానికి పడిపోయిన హార్దిక్..టీ20 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి టీ20 ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన హార్దిక్ పాండ్యా ఈసారి పతనాన్ని చవిచూశాడు. అలాగే, శ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగ అగ్రస్థానానికి చేరుకుంది.

## టీ20 ఆల్ రౌండర్ల టాప్-10 జాబితా..

వానిందు హసరంగా (శ్రీలంక)- 222 రేటింగ్,హార్దిక్ పాండ్యా (భారతదేశం) - 213 రేటింగ్,మార్కస్ స్టోయినిస్ (ఆస్ట్రేలియా)- 211 రేటింగ్,సికందర్ రజా (జింబాబ్వే)- 208 రేటింగ్, షకీబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్)- 206 రేటింగ్,మహ్మద్ నబీ (ఆఫ్ఘనిస్తాన్)- 205 రేటింగ్, దీపేంద్ర సింగ్ అరీ (నేపాల్)- 199 రేటింగ్, లియామ్ లివింగ్‌స్టోన్ (ఇంగ్లండ్) - 187 రేటింగ్, డెన్ మార్క్రామ్ (దక్షిణాఫ్రికా)- 186 రేటింగ్, మొయిన్ అలీ (ఇంగ్లండ్)- 174 రేటింగ్.

# టీమ్‌ఇండియా బౌలింగ్ కోచ్‌గా ఆర్సీబీ మాజీ పేసర్?



ఇంటర్నెట్ డెస్క్: అందరూ ఊహించినట్టుగానే టీమ్‌ఇండియా ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ నియమితుడయ్యాడు. ద్రవిడ్‌తోపాటు అతడి సహాయక సిబ్బంది పదవీకాలం కూడా ముగిసింది.గంభీర్ ఇప్పుడు తన కోచింగ్ స్టాఫ్‌లోకి ఎవరిని తీసుకోవాలనే అంశంపై దృష్టిపెట్టాడు. అసిస్టెంట్ కోచ్‌గా ముంబయి మాజీ ఆటగాడు అభిషేక్ నాయర్‌ను తీసుకోవాలని గంభీర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు నాయర్ సహాయ కోచ్‌గా పనిచేస్తున్నాడు.ఇక, బౌలింగ్ కోచ్‌గా భారత, ఆర్సీబీ మాజీ పేసర్ ఆర్.వినయ్ కుమార్ పేరును పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.మరోవైపు, బీసీసీఐ బౌలింగ్ కోచ్ లిస్ట్‌లో టీమ్‌ఇండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ పేరు ఉందని సమాచారం. వినయ్ కుమార్ ఆర్సీబీ తరఫున ఐదు సీజన్లలో (2008-2010, 2012-2013) ఆడాడు. బెంగళూరు తరఫున 70 మ్యాచ్‌లు ఆడి 80 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 2014, 2018 సీజన్లలో కేకేఆర్ తరఫున ఆడాడు. 2014 సీజన్‌లో గంభీర్ సారథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక, ఈ నెలాఖరులో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లి మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ టూర్‌తో గంభీర్ భారత కోచ్‌గా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తాడు.

# బిగ్ బాస్ 8 కంటెస్టెంట్స్ పై తాజా బజ్




పాపులర్ రియాల్టీ షో బిగ్ బాస్ ఎనిమిదో సీజన్ దగ్గర పడింది. టాలీవుడ్ హీరో నాగార్జున మరోసారి హోస్ట్ చేయనున్న ఈ షో సెప్టెంబర్ నెలలో ప్రారంభం కానుంది.షో నిర్వాహకులు ప్రస్తుతం టైటిల్ మరియు ప్రైజ్ మనీ కోసం పోరాడే పోటీదారుల జాబితాను ఖరారు చేయడంలో బిజీగా ఉన్నారు. ఇటీవల, ప్రముఖ జ్యోతిష్యుడు వేణు స్వామి బిగ్ బాస్ 8 యొక్క కంటెస్టెంట్‌లలో ఒకరిగా ఎంపికైనట్లు వార్తలు వినిపించాయి. మరియు తాజా అప్డేట్ ప్రకారం, జబర్దస్త్ ఫేమ్ కిరాక్ ఆర్‌పి, కర్నే శిరీష అకా బర్రెలక్క, సోనియా సింగ్ మరియు ఖుషిత కల్లాపు మరియు కుమారి ఆంటీ బిగ్ బాస్ 8లో భాగమయ్యే పోటీదారుల జాబితాలో ఉన్నారని టాక్.

# చిరంజీవితో పాటు హీరోలంతా ముసుగు దొంగలు.. విజయశాంతి సంచలన కామెంట్స్..!



విజయశాంతి గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఒకప్పుడు ఆమె ఎంతో మంది స్టార్ హీరోలతో కలిసి సందడి చేసింది. లేడి ఓరియెంటెడ్ పాత్రలలో కూడా మెప్పించింది.చిరంజీవి, విజయశాంతి కాంబినేషన్‌లో వచ్చిన ప్రతి సినిమా హిట్ అయ్యేది. అంతే కాకుండా ఈ జోడికి మోస్ట్ హిట్ పెయిర్‌గా మంచి గుర్తింపు వచ్చింది.ఇక బాలకృష్ణతో విజయశాంతి రిలేషన్ మెయిన్‌టైన్ చేశారనే రూమర్స్ కూడా తెర మీదకు వచ్చాయి. అయితే ఆమె అప్పట్లో చిరంజీవిపై చేసిన కామెంట్స్ గురించి ఇప్పుడు చర్చనీయాంశం అయ్యాయి. చిరంజీవి రాజకీయాల్లోకి రావడం, ప్రజా సమస్యలపై ఆయన పోరాటం చేయడానికి సంబంధించిన విజయశాంతి అప్పట్లో విమర్శలు చేసింది.దానిపై యాంకర్ ప్రశ్నించగా, ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు, ప్రజల తరఫున పోరాడలేనప్పుడు కచ్చితంగా వేలెత్తి చూపిస్తాం. ఆ స్థానంలో ఎవరు ఉన్నా తాను స్పందిస్తానని, వేలెత్తి చూపిస్తానని తెలిపింది విజయశాంతి. ఈ సందర్భంగా ఇండస్ట్రీ గురించి ఆమె స్టన్నింగ్ కామెంట్స్ చేసింది. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలని సినీ తారలను ఆమె డిమాండ్ చేశారు. వాళ్లు ఇచ్చే డబ్బులతోనే ఇంతటి పారితోషికాలు తీసుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రం గురించి స్పందించాలని ఎవరూ ముందుకు రాలేదని, ఎవరూ స్పందించలేదని వాపోయింది.వాళ్లు స్వార్థంతోనే స్పందించలేదని చెప్పింది విజయశాంతి. ఇదే సమయంలో చిరంజీవిపై కూడా విజయశాంతి సెటైర్లు వేశారు.పార్టీ పెట్టిన వెంటనే సీఎం అయిపోవాలంటే కుదురుతుందా. ఎన్టీఆర్‌లా అందరు అయిపోవాలంటే సాధ్యమవుతుందా?. రామారావుకి గట్స్ ఉన్నాయి కాబట్టి ముఖ్యమంత్రి అయ్యారు, ప్రజల కోసం పనిచేశారు. ఎంతో కష్టపడ్డారు. కానీ మీరు అన్ని సుఖాలకు అలవాటు పడి, ఓవర్‌నైట్‌లో సీఎం అవ్వాలంటే ఎలా సాధ్యం. ప్రజల కోసం కష్టపడాలి, డెడికేషన్, కమిట్‌మెంట్ ఉండాలంటూ విజయశాంత్ కామెంట్స్ చేశారు డబ్బు వచ్చేయాలి, చైర్‌లో కూర్చోవాలి అంటే అది స్వార్థం అవుతుందని, సేవ చేయలేనప్పుడు రాజకీయాల్లోకి రాకూడదని, హాయిగా సినిమాలు చేసుకోవాలని చెప్పింది విజయశాంతి. పరోక్షంగా ఆమె చిరంజీవిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని ఆ రోజుల్లో తీవ్రమైన చర్చ నడిచింది.

# నటుడు రాజ్‌తరుణ్‌పై కేసు నమోదు

హైదరాబాద్: సినీ నటుడు రాజ్ తరుణ్‌పై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. తనను ప్రేమించి మోసం చేశాడంటూ లావణ్య అనే యువతి ఫిర్యాదు మేరకు 420, 506, 493 సెక్షన్ల కింద రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.



# తెలుగులో ఏకైక నిర్మాణ సంస్థగా మైత్రీ మూవీ మేకర్స్

ఎఫ్ సి- ఒర్మక్స్ సంవత్సరానికి ప్రొడక్షన్ హౌస్‌ల పవర్ లిస్ట్‌ను ప్రకటించింది. పవర్ లిస్ట్‌లో ఉన్న ఏకైక తెలుగు ప్రొడక్షన్ బ్యానర్ "మైత్రీ మూవీ మేకర్స్".సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన "శ్రీమంతుడు" బ్లాక్‌బస్టర్‌తో 2015లో ప్రొడక్షన్‌లోకి ప్రవేశించి, జనతా గ్యారేజ్ మరియు రంగస్థలంతో హ్యాట్రిక్ పూర్తి చేసిన మైత్రీ మూవీ మేకర్స్ 9 సంవత్సరాలలో భారతదేశంలోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటిగా నిలిచింది. ఇక 2023లో సంక్రాంతి సందర్భంగా విడుదలైన వాల్తేయిర్ వీరయ్య మరియు వీరసింహా రెడ్డిలతో ముందుకు వచ్చారు. అవి కూడా మంచి కలెక్షన్స్ వసూళ్లు చేశాయి. ఇక ఇదే ప్రొడక్షన్ హౌస్ రెండు జాతీయ-అవార్డ్-విజేత చిత్రాలను అందించింది. ఒకటి అల్లు అర్జున్ నటించిన పుష్ప ఇంకొకటి యువతను ఒరుతాలు ఊగించిన ఉప్పెన మూవీ.ఈ రెండు సినిమాలు బడ్జెట్ కి రెండింతల కలెక్షన్స్ సాధించాయి. ఇక అల్లు అర్జున్, సుకుమార్‌ల పుష్ప చిత్రం పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ అయితే, సీక్వెల్ పుష్ప 2 కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అలానే సన్నీడియోల్ మరియు గోపీచంద్ మలినేనిల చిత్రంతో బాలీవుడ్ లో ఎంట్రీ పెట్టబోతున్నారు. ఇదే సమయంలో నడికర్ చిత్రంతో మలయాళ పరిశ్రమలోకి ప్రవేశించారు. ప్రొడక్షన్ హౌస్ అజిత్ యొక్క గుడ్ బ్యాడ్ అగ్లీతో కోలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఇతర భాషలలో కూడా సినిమాలు చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. నెక్స్ట్ పాన్ ఇండియా లెవెల్ లో ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్, ప్రభాస్-హను రాఘవపూడి మరియు రామ్ చరణ్ బుచ్చిబాబు వంటి ఆసక్తికరమైన కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టింది.



# వరుస హిట్స్ కొట్టినా.. ఛాన్సులు మాత్రం కరువాయే..

ఎంతైనా ఇండస్ట్రీ దారుణం బాసూ..! అదేంటి పుసుక్కున అంత మాట అనేసారు అనుకుంటున్నారు కదా..? మరి కాదా మీరే చెప్పండి.. ఒకటి రెండు కాదు ఏకంగా 4 హిట్స్ కొట్టిన బ్యూటీని ఒక్క ఫ్లాప్ రాగానే పూర్తిగా పక్కనబెట్టేసారు మన మేకర్స్.నిజానికి ఆమె హిట్స్‌లో ఉన్నపుడు కూడా పట్టించుకోలేదు. ఇంతకీ ఎవరా అన్ లక్కీ హిట్ హీరోయిన్.. మీరే చూసేయండి..? ఒక్క హిట్ వచ్చిన హీరోయిన్‌నే నిర్మాతలు అస్సలు వదలరు..ఎంతైనా ఇండస్ట్రీ దారుణం బాసూ..! అదేంటి పుసుక్కున అంత మాట అనేసారు అనుకుంటున్నారు కదా..? మరి కాదా మీరే చెప్పండి.. ఒకటి రెండు కాదు ఏకంగా 4 హిట్స్ కొట్టిన బ్యూటీని ఒక్క ఫ్లాప్ రాగానే పూర్తిగా పక్కనబెట్టేసారు మన మేకర్స్. నిజానికి ఆమె హిట్స్‌లో ఉన్నపుడు కూడా పట్టించుకోలేదు. ఇంతకీ ఎవరా అన్ లక్కీ హిట్ హీరోయిన్.. మీరే చూసేయండి..?

# అదృష్టానికి అడ్రస్ ప్రూఫ్‌లా మారిన కృతి శెట్టి.. వరుస ప్రాజెక్ట్స్ తో దూసుకెళ్తున్న బెబమ్మ



అదృష్టానికి అడ్రస్ ప్రూఫ్‌లా మారిపోతున్నారు కృతి శెట్టి. అబ్బా.. అంత అదృష్టం ఎక్కడుంది.. ఉంటే హిట్స్ వచ్చేవిగా.. ఈ మధ్య అన్నీ ఫ్లాపులే వస్తున్నాయి ఇంకెక్కడి అదృష్టం అనుకుంటున్నారు కదా..?మరి అంతే కదా.. ఇన్ని ఫ్లాపులు వస్తున్నా.. వరసగా ఛాన్సులు వస్తున్నాయంటే లక్కు కాక మరేంటి..? తాజాగా మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్ ఈమె చెంత చేరింది. తెలుగు ఇండస్ట్రీకి ఉప్పెనలా దూసుకొచ్చిన బ్యూటీ కృతి శెట్టి.అదృష్టానికి అడ్రస్ ప్రూఫ్‌లా మారిపోతున్నారు కృతి శెట్టి. అబ్బా.. అంత అదృష్టం ఎక్కడుంది.. ఉంటే హిట్స్ వచ్చేవిగా.. ఈ మధ్య అన్నీ ఫ్లాపులే వస్తున్నాయి ఇంకెక్కడి అదృష్టం అనుకుంటున్నారు కదా..? మరి అంతే కదా.. ఇన్ని ఫ్లాపులు వస్తున్నా.. వరసగా ఛాన్సులు వస్తున్నాయంటే లక్కు కాక మరేంటి..? తాజాగా మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్ ఈమె చెంత చేరింది.తెలుగు ఇండస్ట్రీకి ఉప్పెనలా దూసుకొచ్చిన బ్యూటీ కృతి శెట్టి. తక్కువ గ్యాప్‌లోనే శ్యామ్ సింగరాయ్, బంగార్రాజుతో హిట్స్ కొట్టేసింది. కానీ తర్వాతే ఆమె తిరగబడింది. మాచర్ల నియోజకవర్గం, వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ.. మొన్నటికి మొన్న మనమే ఫ్లాపులతో కృతి శెట్టి రేంజ్ ఒక్కసారిగా పడిపోయింది.ఈమె చేతిలో ప్రస్తుతం తెలుగు లేం లేవు. కానీ తమిళ, మలయాళంలో మాత్రం అమ్మడి జోరు బాగానే ఉంది. ముఖ్యంగా మలయాళంలో అజయంతే రాండాం మోషనం లో నటిస్తున్నారు.దీని బడ్జెట్ దాదాపు 90 కోట్లు. ఇక తమిళంలోనూ కార్తి, జయం రవి, ప్రదీప్ రంగనాథన్ లాంటి హీరోలతో నటిస్తున్నారు కృతి. తాజాగా దుల్కర్ లోనూ హీరోయిన్‌గా ఎంపికయ్యారు కృతి. లైఫ్ ఆఫ్ పై లాంటి అవార్డ్ కు పని చేసిన సెల్వమని సెల్వరాజ్ దర్శకత్వంలో కాంత అనే వస్తుంది.రానా దగ్గుబాటి ఈ ను నిర్మిస్తున్నారు. ఇందులో దుల్కర్‌కు జోడీగా కృతి శెట్టి ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. మొత్తానికి వరసగా ఫ్లాపులు పలకరిస్తున్నా.. ఆ ప్రభావం తన కెరీర్‌పై పడకుండా జాగ్రత్త పడుతున్నారు బేబమ్మ.

# ఈ తేదీన ప్రారంభం కానున్న 'దేవర' కొత్త షెడ్యూల్

కొరటాల శివ డైరెక్షన్ లో టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఒక చిత్రాన్ని ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. ఈ పాన్-ఇండియన్ చిత్రానికి 'దేవరబీ అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జోడిగా నటిస్తుంది. ఈ సినిమాలో సైఫ్ అలీ ఖాన్, శృతిమరాఠే, తారక్ పొన్నప కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 27న విడుదల కానుంది. ఈ చిత్రం యొక్క ప్రధాన భాగం ఇప్పటికే పూర్తయిందని తాజా బజ్ వెల్లడిస్తుంది.తాజాగా ఇప్పుడు 10 రోజుల పాటు రెండు పాటలు మరియు టాకీ పార్ట్‌లో కొంత భాగాన్ని మాత్రమే చిత్రీకరించడానికి మిగిలి ఉన్నట్లు సమాచారం. జులై 10న శంషాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఎన్టీఆర్ మరియు జాన్వీ కపూర్‌లతో కూడిన మాస్ డ్యూయెట్ పాటను చిత్రీకరించనున్నట్లు గతంలో నివేదించబడింది. ఈ ఎనర్జిటిక్ డ్యాన్స్ నంబర్‌కు స్టార్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కంపోజ్ చేయనున్నారు. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకి మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. కళ్యాణ్ రామ్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌తో కలిసి యువసుధ ఆర్ట్స్ బ్యానర్ ఎ ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

